దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, జనవరి 30 : న్యాయ పాలన (అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్)లో 2023-24 సంవత్సరంలో శిక్షణ పొందడానికి జిల్లాలోని అర్హులైన బీసీ న్యాయ శాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు గ్రామీణ ప్రాంతాల్లో, రూ.2 లక్షలు మున్సిపల్‌లో ఉన్న వారికి మించకూడదని అన్నారు. శిక్షణ కాలంలో మూడు సంవత్సరాలపాటు నెలకు వెయ్యి రూపాయల చొప్పు న సబ్సిడీ రూపేణ ఆర్థికసాయం అందజేస్తారని తెలిపారు. మొదటి సంవత్సరంలో పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం రూ.3 వేలు మంజూరు చేస్తా రని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం కామారెడ్డిలో ఈ నెల 31వ తేదీ వరకు స్వయంగా అందించాలని సూచించారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రఘు

నస్రుల్లాబాద్, జనవరి 30 : బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణ పనులకు ఎంపీపీ రఘు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రహరీ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.15 లక్షలు మంజూరయ్యాయని, దీంట్లో భాగంగా భూమి పూజ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సందీప్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శశికాంత్, కోఆప్షన్ సభ్యుడు ఆరిఫ్, నాయకులు ఆవారి గంగారాం, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు ప్రారంభం

మాట్లాడుతున్న ప్రోగ్రాం అధికారి యాదాగౌడ్

బాన్సువాడ రూరల్, జనవరి 30 : బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళా శాల ఆధ్వర్యంలో మండలంలోని దేశాయిపేట్, సోమేశ్వర్ గ్రామాల్లో ఎన్ ఎస్ఎస్ శీతాకాల శిబిరాలను సర్పంచులు శ్రావణ్‌కుమార్, పద్మ మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లా డుతూ.. గ్రామం లో వారంరోజులపాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పచ్చ దనం, పరిశుభ్రత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు యాదాగౌడ్, రుక్మిణి, అధ్యాపకులు అబ్దుల్ జలీల్, స్వరూప్‌కుమార్, అబ్దుల్ హఫీజ్, దయానంద్, ఇక్బాల్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చీడ పీడల నివారణకు చర్యలు తీసుకోవాలి

మాతు సంగెం శివారులో మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి

మల్కాపూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న ఏఈవో రాఘవేంద్ర

జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి

గాంధారి, జనవరి 30: యాసంగిలో రైతులు సాగుచేస్తున్న చీడపీడల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసా యాధికారిణి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని మాతు సంగెం, వండ్రికల్ శివారులో రైతులు సాగుచేస్తున్న మక్క జొన్న, జొన్న, శనగ పంటలను ఆమె మంగళవారం పరిశీ లించారు. మక్కజొన్న పంటకు కత్తెర, కాండం తొలుచు పురుగులు ఆశించినట్లు గుర్తించారు. వీటి నివారణకు ఎకరా నికి 3 కిలోలు, కార్బోఫ్యూరన్ 3శాతం సీజీ గుళికలను పంట సుడుల్లో వేసుకోవాలని, దీంతో పాటు ఎమ్మెమోక్లీన్ బెంజో యేట్ 5 శాతం మందును, ఎకరానికి వంద గ్రాములు పిచి కారీ చేయాలని సూచించారు. శనగ పంటపై ఎండు తెగులు ఆశించిందని, దీని నివారణకు ట్రైకోడర్మా మందుతో పంట వేసే ముందుగానే విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి నరేశ్, ఏఈవోలు షోయబ్ అహ్మద్, విజ్ఞేశ్, రైతులు ఉన్నారు.

ఎరువులు ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు..

సదాశివనగర్, జనవరి 30: ఎరువులను ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్‌లను ఏవో ప్రజాపతితో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. డీలర్లు ప్రతి రోజూ స్టాక్ రిజిష్టర్‌ను అప్‌డేట్ చేయాలన్నారు. ఎరువులు కొన్న రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలన్నారు. కార్య క్రమంలో విండో సీఈవోలు దేవేందర్‌రావు, కడెం భైరయ్య, భరత్, భైరేశ్, గంగరాజు, రాజు, గాయత్రీ షుగర్స్ అధికారి రాందాస్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పంటల పరిశీలన.. వివరాల నమోదు

రాజంపేట్/మాచారెడ్డి/బీబీపేట్, జనవరి 30 : రాజంపేట మండలం ఆర్గొండ రెవెన్యూ పరి ధిలోని అన్నారం, బస్వన్నపల్లి గ్రామాల్లో సాగు చేస్తున్న పంట వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారిణి శిల్ప మంగళవారం నమోదు చేసుకున్నారు. నీటి వసతి ఉన్న రైతులు మక్కజొన్న, శనగ, గోధుమ, కూరగా యలు తదితర పంటలను ఆశించే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. రైతులు తమ పంట వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. మాచారెడ్డి మండల కేంద్రంలో వరి పంటను ఏవో రమ్యశ్రీ మంగళవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా రైతులకు వరిలో కాండం తొలిచే పురుగు నివారణపై సూచనలు చేశారు. బీబీపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో సాగుచేస్తున్న వరి పంటను ఏఈవో రాఘవేంద్ర మంగళవారం పరిశీలించారు. పలు అంశాలపై రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘననివాళి

పిట్లం తహసీల్ కార్యాలయం ఎదుట మౌనం పాటిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బాన్సువాడ రూరల్/బాన్సువాడ టౌన్/భిక్కనూరు/ ఎల్లారెడ్డి/ పిట్లం, జనవరి 30 : బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగ శవారం గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి సర్పంచ్ నాన్కుబాయి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి పరిపూర్ణ, వార్డు సభ్యులు సుభాష్, దుర్గా ప్రసాద్, గ్రామస్తులు ఆంజనేయులు, షబ్బీర్, వినయ్‌కు మార్, రజాక్, అజీం తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ లోని గాంధీచౌక్‌లో ప్రజాప్రతినిధులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎజాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, కౌన్సిలర్లు మోతి లాల్, వెంకటేశ్, శ్రీనివాస్, హకీం, రఫీక్ తదిత రులు పాల్గొన్నారు. తెలంగణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం, భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, సర్పంచ్ పోతిరెడ్డి, విండో చైర్మన్ భూంరెడ్డి, ఎంపీటీసీ చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి తహసీల్ కార్యాల యంలో తహసీల్దార్ మహేందర్, సిబ్బంది కలిసి గాంధీ చిత్ర పటం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రాజేశ్వర్, గిర్దావర్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, ఎంపీఎస్‌వో స్వాతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పిట్లం తహసీల్ కార్యాలయంలో ఇన్ చార్జి తహసీల్దార్ నరేశ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిట్లంలోని గాంధీ విగ్రహానికి పిట్లం వైశ్య సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిర్దావర్ శీతల్, తహసీల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎందరో మహానుభావులు

పుణ్యఫలం..

కామారెడ్డి, జనవరి 30 : దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యజించి పోరాడి అసువులు బాసిన ఎందరో మహానుభావుల పుణ్యఫలమే మనం ఈరోజు స్వేచ్ఛావాయువులు పీల్చగలుగుతున్నామని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహమనే ఆయుధాలతో అహింసా మార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలు, వారి త్యాగాలను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించడానికి ప్రతి ఏటా సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుల ఆత్మకు శాంతి చేకూరాలని అధికా రులు, ఉద్యోగులు రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమో హన్, జిల్లా ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి షేక్ సలాం, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సైన్స్ ల్యాబ్స్ పరికరాల అందజేత

పాఠశాలకు ల్యాబ్ పరికరాలను అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

మాచారెడ్డి, జనవరి 30 : పాల్వంచ మండల కేంద్రంలోని జడ్పీహై చ్ఎస్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైన్స్ ల్యాబ్ పరికరాలను మంగ శవారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు పాల బోయిన సత్యం మాట్లాడారు. గురు విద్యాసంస్థల చైర్మన్ గురువేం దర్‌రెడ్డి సహకారంతో రూ.25 వేల విలువైన సైన్స్ ల్యాబ్ పరికరా లను పాఠశాలకు అందజేశామని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రాజనర్సింహారెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ కాశీనాథం, కాశీ నాథ్‌రావు, గంగారెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మీపతి, దాత గురువేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్‌రెడ్డి ఉపసర్పంచ్ జితేంద ర్‌రెడ్డి, కూచని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా

దోమకొండ, జనవరి 30 : దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి కామారెడ్డి ద్వితీయ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ప్రతాప్ జైలు శిక్షతోపాటు జరిమానా విధిం చినట్లు ఎస్సై మురళీ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మురళీ మాట్లాడుతూ.. దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఎస్‌కే చాంద్ పాషా, ఒగ్గు రాజ మల్లు అనే ఇద్దరు వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్షతోపాటు రూ.200 జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడుపొద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

బీబీపేట్/దోమకొండ, జనవరి 30 : బీబీపేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమా వేశాన్ని ఎంపీపీ బాలమణి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వ హించనున్నట్లు ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ మంగళవారం తెలిపారు. జడ్పీటీసీతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీలు, అధికారులు, సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. దోమకొండలోని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ శారద అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బాన్సువాడ టౌన్, జనవరి 30 : బాన్సువాడ డివిజన్ క్యాలెండ ర్‌ను పట్టణం నాల్గో తరగతి కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిలు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షుడు బాగయ్య, కోశాధికారి శంకర్, జాయింట్ కార్యదర్శి స్వరూపా, సంఘ సభ్యులు కాశయ్య, ఇబ్రహీం, గంగా మణి, రమేశ్, కాశవ్వ తదితరులు పాల్గొన్నారు.

నీటి ప్రమాదాలు, అత్యవసర చికిత్సపై అవగాహన

ప్రమాదాల నివారణపై ప్రాజెక్టు నీటిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

మత్స్యకార్మికులకు ముగిసిన శిక్షణ

నిజాంసాగర్, జనవరి 30: నిజాంసాగర్ ప్రాజెక్టులో మత్స్యకార్మికులు చేపల వేట కొనసాగించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి అన్నారు. మండలంలోని అచ్చం పేట రైతు వేదిక భవనంలో రెండు రోజులపాటు నిర్వహించిన మత్స్య కార్యికులకు ప్రాణ రక్షణ నైపుణ్యాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి మాట్లాడారు. మొదటి రోజు సోమవారం 75 మంది, రెండో రోజు మంగళవారం మరో 75 మందికి శిక్షణ, అవగాహన కల్పించామని తెలిపారు. ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇండి యన్ రిసోర్స్ అకాడమీ అధికారులు మహేశ్, పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో డెమో నిర్వహించారు. మత్స్యకార్మికుడు నీటిలో పడితే ఒడ్డుకు చేర్చిన అనంతరం ఆయనకు ఏ విధంగా సపర్యాలు చేయాలి అనే అంశంపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిలో పలు ప్రదర్శ నలు నిర్వహించారు. చేపలు వేటాడుతున్నప్పుడు ప్రమాదం జరిగితే తక్షణం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం సీనియర్ ఎగ్జిక్యూటివ్ భార్గవి మాట్లాడుతూ.. యాక్సిడెంట్ ఇన్సురెన్స్ పథకంపై మత్స్యకార్మికులకు అవగాహన కల్పించారు.

జంతు సంక్షేమంపై అవగాహన అవసరం

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

మద్నూర్‌లో కుక్కకు టీకా వేస్తున్న జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సింహారావు, ఎల్లారెడ్డిలో మత్తమాల పశువైద్యురాలు అర్చన

మద్నూర్, జనవరి 30: జంతు సంక్షేమంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సింహా రావు అన్నారు. మద్నూర్‌లో జంతు సంక్షేమ పక్షోత్సవాల పోస్టర్లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఫిబ్రవరి14వ తేదీ వరకు జంతు సంక్షేమ పక్షో త్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పక్షోత్సవాల్లో భాగంగా 20 కుక్కలకు రేబిస్ నివారణ టీకాలను వేశారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఏడీఏలు సంజయ్‌కుమార్, రోహిత్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పశువైద్యాధికారి విజయ్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి..

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 30: పెంపుడు కుక్కలకు తప్పనిస రిగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఎల్లారెడ్డి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ సుభాష్ సూచించారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి పట్టణ పశువైద్యశాలలో 17 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలను మంగళవారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రేబిస్ వ్యాధి లక్షణాలు, వ్యాధి నివారణ టీకాల ఆవ శ్యకతను పెంపుడు జంతువుల యజమానులకు వివరించారు. అనంతరం ఎల్లారెడ్డి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు 'జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విధిగా పాటిం చాల్సిన నిబంధనల'పై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో మత్తమాల పశువైద్యురాలు అర్చన, సిబ్బంది సవిత, రమేశ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 30: మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో 25కేవీ సామర్థ్యం ఉన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోప్కె చిరంజీ వులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తీర్చ డంలో ఎంతో సంతృప్తి ఉంటుందని అన్నారు. ఐదేండ్లపాటు పాలనకు సహకరించిన పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోదా రాజా గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ కొరివి ఎల్లప్ప, ట్రాన్స్‌కో సిబ్బంది కాశీరాం, రవి, గ్రామస్తులు పాల్గొ న్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగిస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

కుష్ఠువ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ

నిజాంసాగర్, జనవరి 30: నిజాంసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కుష్ఠువ్యాధి నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి నిర్మూ లనకు తమవంతు పాత్ర పోషిస్తామని వైద్యులు రోహిత్‌కు మార్, రత్నం, ఆయుషతోపాటు వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశా రు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్‌కుమార్ మాట్లాడుతూ.. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన మందులు వాడితే నయం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో సూప ర్‌వైజర్లు వెంకటనారాయణ, మధు, సిబ్బంది అనిత, సాయి లు, ఈశ్వర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

పన్నులను వందశాతం వసూలు చేయాలి

పిట్లం, జనవరి 30: మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పన్నులను వందశాతం వసూలు చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్ అన్నారు. ఆయన మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ప్రతి రోజూ పర్యవేక్షించాలన్నారు. 50 శాతం మంది ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో బ్రహ్మం, ఏపీవో శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చేలా బోధించాలి

విద్యార్థి సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈవో దేవీసింగ్

పిట్లం, జనవరి 30: విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చేలా ఉపాధ్యాయులు బోధించాలని ఎంఈవో దేవీసింగ్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని హస్నాపూర్, మార్దండ, కంబాపూర్, గోడ్మేగాం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఆయనవెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈవీఏంపై అవగాహన

మద్నూర్, జనవరి 30: ఈవీఏం, వీవీప్యా ట్లపై ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో అవగాహన కేంద్రాన్ని నాయబ్ తహసీల్దార్ భరత్ ప్రారంభిం చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటును ఎలా వినియోగించుకోవాలనే విష యమై అవగాహన కల్పించారు. నూతన ఓటర్లు ఈ కేంద్రాన్ని వినియోగించుకోవా లని సూచించారు.

ఉర్సుకు ఎంపీ పాటిల్ ఆర్థిక సహాయం

సదాశివనగర్, జనవరి 30: మండలంలోని దగ్గి దర్గా ఉత్సవాలకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అందుకు సంబంధించిన డబ్బులను మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు మంగళవారం మైనార్టీ నాయకుడు జలీల్‌కు అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన ఎంపీ పాటిల్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మడిపెద్ది ఆనంద్, కుంట నర్సారెడ్డి, జంగం లింగం, బంగ భాస్కర్, పడిగెల విఠల్‌రావు, యాదుల్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

పిట్లం, జనవరి 30: మండలంలోని అన్నారం గ్రామంలో చేపడుతున్న ఉపా ధిహామీ పనులను ఎంపీడీవో వెంకటేశ్వ ర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. కూలీలకు ఉపాధి పనులు కల్పిం చాలని, చేసిన పనులకు సంబంధించిన డబ్బులు వెంటనే వచ్చేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీలు పనుల ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనవెంట ఏపీవో శివకుమార్, ఈజీ ఎస్ సిబ్బంది ఉన్నారు.

పరీక్షలు అంటే భయపడొద్దు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 30: విద్యార్థులు పరీ క్షలు అంటే భయపడొద్దని ఎంఈవో వెంకటేశం అన్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం నిర్వ హించిన 'ప్రేరణ' కార్యక్రమంలో ఆయన పాల్గొ ని మాట్లాడారు. విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించాల న్నారు. సందేహాలు ఉంటే సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులను సంప్రదించాలని సూచించా రు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ సామాజిక ప్రజావేదిక

నిజాంసాగర్, జనవరి 30: జుక్కల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ సామాజిక ప్రజావేదికను బుధవారం నిర్వహించనున్నారు. ఇందుకోసం 2022-23 సంవత్సరంలో మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన ఈజీఎస్ పనులకు సంబంధించిన వివరాలు సేకరించేందుకు గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని ఖండేబల్లూర్‌లో సర్పంచ్ శివరాజ్ అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ పర మేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముగుస్తున్న పదవీ కాలం.. సర్పంచులకు సన్మానం

ఎల్లారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్/ బాన్సువాడ రూరల్, జనవరి 30: సర్పంచుల పదవీకాలం బుధవారంతో ముగుస్తున్నది. నాగిరెడ్డిపేటలో అన్ని గ్రామాల సర్పం చులకు ఎంపీపీ రాజ్‌దాస్, జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో రఘు ఆధ్వర్యంలో మంగళవారం శాలు వాలు కప్పి సన్మానించారు. ఐదేండ్లపాటు గ్రామాల్లో నిర్వహించిన వారి సేవలను కొనియాడారు. ఎల్లా రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మాధవి సర్పంచులకు శాలు వాలు కప్పి సత్కరించారు. జడ్పీటీసీ ఊషాగౌడ్, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీవో ప్రకాశ్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలం లోని బోర్లం క్యాంపు తండా సర్పంచ్ నాన్కుబాయి, వార్డు సభ్యులు సుభాష్, దుర్గాప్రసాద్‌ను గ్రామ స్తులు సన్మానించారు. జీపీ కార్యదర్శి పరిపూర్ణ, కారో బార్ వినయ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవోలు